


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కర్నూలు నంద్యాల





# ఉధృతంగా కృష్ణమ్మ

- శ్రీశైలానికి 5 లక్షల క్యూసెక్‌ల వరద
- 10 గేట్లు 18 అడుగులు ఎత్తిన అధికారులు
- తుంగభద్రనదికి వరద పోటెత్తుతున్న కృష్ణాబేసిన్ నదులు
- భారీ వర్షాల ప్రభావం

కర్నూలు/శ్రీశైలం, మేజర్‌న్యూస్‌బ్యూరో : భారీ వర్షాలతో కృష్ణానదిలో వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. కృష్ణా బేసిన్‌లో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో నదులన్నీ వరద నీటితో పోటెత్తుతున్నాయి. శ్రీశైలం జలాశయానికి వరదనీటి చేరిక భారీగా పెరిగింధి. వరదనీరు పోటెత్తుతుండడంతో తెలంగాణాలోని జూరాల వద్ద ప్రాజెక్టు గేట్లన్నీ ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు శ్రీశైలంకు విడుదల చేస్తున్నారు. జూరాల నుండి శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి 4,63,982 క్యూసెక్‌ల వరద నీరు వస్తోండగా, సుంకేసుల నుండి 43,110 క్యూసెక్‌లు, హంద్రీ నుండి 3,750 క్యూసెక్ ల వరదనీరు వచ్చి చేరుతోంది. మొత్తంగా శ్రీశైలం డ్యాంలోకి 5,10,842 క్యూసెక్‌ల వరద నీరు చేరుతోంది. దీంతో 10 గేట్లు 18 అడుగుల ఎత్తున ఎత్తి 4,26,160 క్యూసెక్‌లను విడుదల చేస్తుండగా, రెండు వైపులా విద్యుత్ ఉత్పత్తి అనంతరం 65,164 క్యూసెక్‌ల నీరు సాగర్‌వైపు పరుగులు తీస్తోంది. ఇటీవలి కాలంలో ఇంత పెద్ద ఎత్తున వరదనీరు శ్రీశైలం చేరుకోవడం ఇదే తొలిసారి. 2009లో భారీ వర్షాలు, వరద నేపథ్యంలో శ్రీశైలం జలాశయానికి 9లక్షల క్యూసెక్‌ల వరద నీరు చేరి రికార్డు సృష్టించింది. అప్పుడు కర్నూలు నగరాన్ని వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పెద్ద స్థాయిలో వరద జలాలు ఈ ఏడాది శ్రీశైలం జలాశయం వద్దకు పరుగులు తీస్తున్నాయి. శ్రీశైలం నిండుకుండను తలపిస్తోంది. ఇప్పటికే శ్రీశైలం నుండి దాదాపుగా 1500 టీఎంసిల వరద జలాలు సాగర్‌వైపు పరుగులు తీసాయి. ఈ ఏడాది జలవిద్యుత్ ఉత్పత్తి కూడా పెద్ద ఎత్తున జరుగుతోంది. ఇప్పటికే ఈ నెల 3వ తేదీ నాటికే నిర్ణయించు కున్న వెయ్యి మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకున్న జెన్‌కో రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి వైపు పరుగులు తీస్తోంది.

## అక్టోబర్ 16న కర్నూలుకు

# ప్రధాని నరేంద్ర మోదీ

- తొలిసారి ప్రధాని శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి
- కర్నూలులో రోడ్‌షో
- హాజరు కానున్న సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్
- ప్రధాని పర్యటన ఏర్పాట్లలో పోలీసుశాఖ



కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో : భారత ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. జీఎస్టీ 2.0 ను ప్రకటించిన తర్వాత సామాన్య, మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం తగ్గిన నేపథ్యాన్ని ప్రజలకు వివరించేందుకు కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింది. ఇందులో భాగంగా కర్నూలులో పెద్ద ఎత్తున రోడ్‌షో నిర్వహించబోతున్నారు. ప్రధాని మోదీతోపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్‌షోలో పాల్గొననున్నారు. రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం అసెంబ్లీ లాబీల్లో ఎమ్మెల్యేలతో ఈ ప్రధాని పర్యటన వివరాలను తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటించనున్నట్లు తెలుస్తున్నా పర్యటన షెడ్యూల్ అధికారికంగా విడుదల కాలేదు. ప్రధాని హోదాలో మోదీ శ్రీశైలం శ్రీభ్రమారంబ మల్లికార్జున స్వామి వార్లను అదే రోజు దర్శించుకుంటారని తెలుస్తోంది. ప్రధానిగా మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఆయన శ్రీశైలం వస్తున్నారు. భారత ప్రధాని అయిన 11 సంవత్సరాల తర్వాత ఆయన శ్రీశైలం రానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

మిగతా 2లో

# కాత్యాయనీ..శుభప్రదాయినీ!

- హంసపై వివరించిన శ్రీశైలా మల్లికార్జునుడు
- వర్షం కారణంగా గ్రామోత్సవం రద్దు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- నేడు కాలరాత్రి అలంకారంలో అమ్మవారు, గజ వాహనంపై మల్లన్న

శ్రీశైలం,మేజర్ న్యూస్ : శ్రీశైలంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఆరో



రోజు శనివారం అమ్మవా రిని కాత్యాయని స్వరూపం లో అల ంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈదేవి చతుర్భుజా లను కలిగి ఉండి కుడివైపు అభయహస్తం ఎడమవైపు ప ద్మాన్ని ఖడ్గా న్ని ధరించి సకల శుభప్ర దాయనీగా భక్తులకు దర్శ నమిచ్చింది. శ్రీస్వామి అమ్మవార్లను హంసవాహ నంపై అధిష్ఠంప చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

4లో

## శ్రీ కాత్యాయని దుర్గాగా దర్శనమిచ్చిన

# కామేశ్వరీ అమ్మవారు




## మహామంత్రాధి దేవతగా.. అధిష్టానశక్తిగా

# శ్రీ లలితా త్రిపురసుందరీదేవి



# మురికి కూపాల్లా మారిన హౌస్ సర్జన్స్ హాస్టల్స్

- కనపడుతున్న అధికారుల నిర్లక్ష్యం
- దుర్వాసన వెదజల్లుతున్న హాస్టల్ పరిసర ప్రాంతాలు



కర్నూలు మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వ జన వైద్యశాల పరిధిలోని మెన్ మరియు ఉమెన్ హౌస్ సర్జన్స్ హాస్టల్స్ అసహ్యకర స్థితిలో ఉన్నాయి. సరైన నిర్వహణ లేక, ఎవరు పట్టించుకోక వాష్‌రూములు, బాత్‌రూములు, హాల్స్‌లో మురికినీరు నిలిచిపోగా, దుర్వాసనతో నివసించడం దురదృష్టంగా మారింది. హాస్టల్స్ వెలుపల టాయిలెట్ల నుంచి వచ్చే మురికినీరు చుట్టుపక్కల వ్యాప్తి చెందినది.రెండు భవనాల్లో దాదాపు 400 మంది హౌస్ సర్జన్స్ నివసిస్తున్నారు. వారు పలు సార్లు వినతిపత్రాలు ఇచ్చిన సూపరిండెంట్లు మాత్రం చూస్తాం చేస్తాం అని చెప్పి మాటలు చెప్పడమే తప్పా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అవేదన వ్యక్తం చేశారు.

2లో

# జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు , మేజర్ న్యూస్ బ్యూరో : జిల్లాలో పర్యాట కాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తామ ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ ఈ ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవం థీమ్ స్థిరమైన పర్యా టకం మరియు పరివర్తన అని తెలిపారు.

మిగతా 2లో

# మురికి కూపాల్లా మారిన హౌస్ సర్జన్స్ హాస్టల్స్







(మొదటిపేజి తరువాయి..)

యూజీ క్వార్టర్స్‌లో సౌకర్యాలు బాగుండేవి. ఇక్కడికి వచ్చిన తర్వాత ఎవరు పట్టించుకోవడం లేదని ముక్కుమూసుకుని జీవించాల్సిన పరిస్తితి ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ పరిసరాలు చూసి రోగాలు, శారీరక సమస్యలు తప్పకుండా వస్తాయని, ఇలాంటి పరిస్థితి చూస్తే సూపరిండెంట్లు పూర్తిగా తమ బాధ్యతను విస్మరించినట్లు కనిపిస్తుందని సీనియర్లు కూడా ఇలాగే సర్దుకొని పోయారని ఇప్పుడు హాస్టల్స్ పరిస్తితి మరింత దారుణంగా మారిందని హౌస్ సర్జన్స్ పేర్కొన్నారు.ఈ పరిస్థితి పై అధికారులు ఇప్పటికైన స్పందించి నిర్వహణ కు సిబ్బందిని కేటాయించి తక్షణమే పరిసరాలు శుభ్రపరచాలని సరైన శానిటేషన్ సమయ పాలన తో హాస్టల్స్ ను శుబ్రంగా ఉంచాలని హౌస్ సర్జన్స్ కోరారు.

## నేటి యువత సర్దార్ భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**ః- ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** భారతదేశ విముక్తి కోసం 23ఏళ్ల వయసులోనే ఉరితాడును వర్ణమాలగా స్వీకరించి ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్‌సింగ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కర్నూలు కిమ్స్ హాస్పిటల్ సిఈఓ డా. సునీల్ కుమార్, రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు ప్రసంగించారు. శనివారం సర్ధార్ భగత్‌సింగ్ 118జయంతి సందర్బంగా ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక సిఆర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయ సాధనలో అసమానతలు లేని సమాజం కోసం ఏఐవైఎఫ్‌గా ఉద్యమించడమే కాకుండా నిత్యం నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. అత్యవసర సమయాలలో రక్తలేకుండా ఎవరు ప్రాణాలు కోల్పోకూడదనే దృఢ సంకల్పంతో రక్తదాన శిబిరం ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజర్ ఆనంద్, ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ కౌన్సిలర్ కిరణ్, మెడికల్ ఆఫీసర్లు, సిపిఐ నగర సహాయ కార్యదర్శులు మహేష్, శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజీవ్, జిల్లా సమితి సభ్యులు పెద్దయ్య, అంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ః- ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శనివారం తెలిపారు. దసరా పండుగ దగ్గరలో ఉండడంతో సైబర్ నేరగాళ్లు ప్రత్యేక ఆఫర్లు అంటూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అనుమతి లేకుండా కొందరి వ్యక్తుల పేర్ల మీద రుణాలు తీసుకోబడినాయని బ్యాంకుల్లో మాత్రం లావాదేవీలు జరగని విధంగా చూపబడుతున్నాయన్నారు. సిబిల్ స్కోరు పరిశీలించినప్పుడు మాత్రమే ఇటువంటి బయట పడుతున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రామ్, వాట్సప్‌లలో ఆఫర్ల పేరుతో లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అటువంటి లింకులు ఓపెన్ చేసి మోసపోవద్దని ఆయన సూచించారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ

## లోక కళ్యాణమేళ ద్వారా ప్రభుత్వ పథకాలు



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** లోక కళ్యాణ మేళ ద్వారా అర్హులైన వీధి విక్రయదారులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చేరవేయడం జరుగుతుందని కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. శనివారం నగరంలోని స్థానిక కౌన్సిల్ హాల్‌లో లోక కళ్యాణ మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన లబ్దిదారులకు రుణం కొరకు ఆన్‌లైన్ చేసుకోవాలని, రుణాలు సక్రమంగా చెల్లిస్తే మొదటి విడతగా రూ.10వేలు, రూ.15వేలు రెండో విడతగా రూ.20వేలు, రూ.25వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మెప్మా పిడి శ్రీనివాసులు మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులందరు డిజిటల్ ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెంపొందించుకుని క్యాష్ బ్యాక్ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. లోక కళ్యాణ మేళకు 100 దరఖాస్తులు వచ్చాయని ఇందులో బ్యాంకుల ద్వారా 30మంది వీధి వ్యాపారులకు రూ.8.50లక్షల వరకు రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**మహానంది, మేజర్‌న్యూస్ :** స్వస్థ్ నారీ ప్రత్యేక వైద్య శిబిరాలను 18 సంవత్సరాలు పైబడిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.భగవాన్ దాస్ సూచించారు. మహానంది మండల కేంద్రమైన తిమ్మాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పక్షం రోజులు మండల వ్యాప్తంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు ఉల్లి మధు, డా.కార్తికేయ, ఎంపీహెచ్ఈఓ హుస్సేన్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పిహెచ్ఎస్ అమీనాబి, ఫార్మసిస్ట్ చంద్రశేఖర్, నరసింహ రావు, శివ, సికిందర్ పాల్గొన్నారు.

## ఘనంగా బుగ్గన జన్మదిన వేడుకలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి మరియు ఆయన తనయుడు బుగ్గన అర్జున్‌అమర్‌నాథ్‌రెడ్డిల జన్మదిన వేడుకలను ప్యాపిలి మండల యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నట్లు యువజన నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్యాపిలి వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం వారు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, బుగ్గన అర్జున్‌అమర్‌నాథ్‌రెడ్డిలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్ఆర్‌సిపి యువజన విభాగం నాయకులు మెట్టు విగ్నేశ్వర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పిక్కిలి పాండు, కమతం పుల్లారెడ్డి, జాకీర్, రమణ, ఎర్రగుంట్లపల్లి మహిధర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, రాము, రమేష్‌లు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి

(మొదటిపేజి తరువాయి..)

పర్యావరణాన్ని కాపాడుకుంటూ టూరిజంను అభివృద్ధి చేసుకుందాం అని సూచించారు. జిల్లాలో రూ. 14 కోట్లతో 5 టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. మనం ఇంకా ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు త్రాగగడం వెంటనే ఆపాలని, ఇళ్లలో, కార్యాలయాల్లో ఏసీ , కరెంటు వాడకాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి గణనీయంగా పెరుగుతోందని, తద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల మొదలగు నీటి ప్రాజెక్టులు పూర్తి అయితే భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, అందుకోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కేవలం 7% మాత్రమే అడవులు ఉన్నాయని దీన్ని 50% కి పెంచే దిశగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 56% మాత్రమే అక్షరాస్యత ఉన్నదని, దీనిని గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించాలని సూచించారు.జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కొండారెడ్డి బురుజు, గోల్ గుమ్మజ్ లాంటి అద్భుతమైన కట్టడాలు ఉన్నాయని తెలిపారు. టూరిజం శాఖ సలహాదారులు , టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ జిల్లాలో కేతవరం , జొన్నగిరి వంటి ప్రాంతాలలో తెలుగులో శాసనాలు ఉన్నాయని, కొండారెడ్డి బురుజు తదితర అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా టూరిజం మరియు డివిజనల్ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో శిల్పారామంను ఏర్పాటు చేస్తున్నామని , స్థానికంగా హరిత హొటల్ ను పర్యాటకులను ఆకర్షించే విధంగా మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చారిత్రక వివరాలు తెలుపుతూ చేసిన నృత్య ప్రదర్శనలు, మోహన్ బాబు చేసిన డాన్సింగ్ డాల్స్ ప్రదర్శనలు , గురవయ్యాల నృత్యం, కోలాటం ఆహుతులను అలరించాయి.

## అక్టోబర్ 16న కర్నూలుకు ప్రధాని మోదీ

(మొదటిపేజి తరువాయి..)

కర్నూలులో భారీ రోడ్‌షో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. పోలీసు యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లలో నిమగ్నమైంది. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి పోలీసులను కర్నూలుకు రప్పించనున్నారు. ప్రధాని హోదాలో నరేంద్ర మోదీ కర్నూలు నగరంలో రెండవసారి పర్యటించబోతుండడం విశేషం. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా ఒంటరి పోరుకు దిగిన నేపథ్యంలో అప్పటి పార్టీ అభ్యర్థుల పక్షాన ప్రచారానికి నరేంద్రమోదీ కర్నూలుకు వచ్చారు. కర్నూలు ఎంపి అభ్యర్థిగా ఇప్పటి ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి పోటీ చేయగా, అన్ని ఎమ్మెల్యే స్థానాలకు భాజపా అభ్యర్థులు బరిలోకి దిగారు. ఆ తర్వాత ఇప్పుడు మళ్లీ ప్రధాని కర్నూలు నగరంలో పర్యటించబోతున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఓర్వకల్లు మండలం పిన్నాపురం వద్ద గ్రీన్‌కో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును, జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీని, షోలాపూర్ జాతీయ రహదారిని ప్రారంభించే అవకాశం ఉంది. పిన్నాపురం వద్ద నిర్మించిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వెయ్యి మెగావాట్ల సోలార్, 550 మెగావాట్ల పవన విద్యుత్, 1200 మెగా వాట్ల జలవిద్యుత్‌ను ఒకే చోట ఉత్పత్తి చేయనున్నారు. ప్రపంచంలోనే ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పెద్దది కావడంతో ప్రధానితో ప్రారంభోత్సవం చేయించేందుకు రాష్ట ప్రభుత్వం ఆసక్తి చూపిస్తోంది. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు ఈ కేంద్రంలో పర్యటించారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడ అభివృద్ధికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ పనులను కూడా ప్రధాని ప్రారంభించే అవకాశం ఉంది. హైదరాబాద్-బెంగళూరు క్యారిడార్‌గా ఓర్వకల్లు హబ్‌ను అభివృద్ధి చేయబోతున్న విషయం తెలిసిందే. మౌళిక వసతులతో పాటు పెద్ద ఎత్తున ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాధాన్యత ఇస్తోంది. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న టి.జి.భరత్ ఇక్కడకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్న నేపథ్యంలో ప్రధాని పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## భూముల్లో కార్బన్ కంటెంట్ శాతంపై దృష్టి సారించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని భూముల్లో కార్బన్ కంటెంట్ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో భూముల్లో కార్బన్ కంటెంట్ శాతాన్ని పెంచే అంశంపై నాబార్డ్ డిడి, డ్వామా పిడి అధికారులతో సమీక్ష నిర్వహించారు.



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించి కలెక్టర్ల సదస్సులో భూముల్లో కార్బన్ శాతం పెంపుంపై చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జిలాళ్లలో సగటు కార్బన్ కంటెంట్ 0.3శాతం మాత్రమే ఉందని దీన్ని కనీసం 0.75శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, పంటల మార్పిడి, సంవత్సరంలో 365 రోజులు పంటల సాగు పంట అవశేషాలను భూమిలో కలపడం వంటి చర్యలు రైతులు చేపట్టాలన్నారు. పొలాల్లో టిష్యూ వెదురు కలపను విస్తృతంగా పెంచడం ద్వారా పంటలు బాగా పండుతాయన్నారు. నాబార్డ్ డీడీ కార్తికేయ మాట్లాడుతూ వెదురు కలప పెంపుకు అనువైన భూములను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేసే దిశగా ఇప్పటికే రిశీలనలు జరుగుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. రైతులకు ఆర్థిక లాభాలు కలిగించడం వంటి అంశాల్లో సమగ్ర కార్యాచరణ సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. డ్వామా పీడీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలో వెలసిన శ్రీమత్కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారిని శనివారం ఆళ్లగడ్డ వైఎస్సార్సిపి మాజి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి దర్శించుకున్నారు. శరన్నవరాత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని కార్యనిర్వాహక వర్గం ఆహ్వానం మేరకు ఆయన చాగలమర్రికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ పాలకవర్గం ఎం లక్ష్మినారాయణ, ఆలయ ధర్మకర్త లక్ష్మణ బాబు, సభ్యులు తమ్ముళ్ల నాగేంద్ర కుమార్, ఆదవేణి రవి, ఐడియా బాబు, ఆధ్వర్యంలో గంగుల బ్రిజేంద్రా రెడ్డి, ఎంపీపీ వీరభద్రు డు, జి.కుమార్ రెడ్డిలకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతర అమ్మవారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, లోక కళ్యాణార్థం చేపట్టిన ప్రత్యేక హెూమ కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. అనంతరం గంగుల బ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది పాడి :-పంటలు సంవృద్ధిగా పండి ప్రజలు సుఖశాంతులతో వెలుగొందాలని, లోక కళ్యాణం కోసం అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం అధ్యక్షుడు ఎం. లక్ష్మీనారాయణ. ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు. ఉపాధ్యాక్షులు బచ్చు సుబ్రమణ్యం. ప్రధాన కార్యదర్శి కె.రామక్రిష్ణ వరప్రసాద్, ఉప కార్యదర్శి ఎం.వెంకటేశ్వరబాబు. వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్. వైస్ ఎంపీపీ ముల్లా రఫి. ఉప సర్పంచ్ మహమ్మద్ సోహెల్, పత్తి నారాయణ, పారిశ్రామికవేత్త జిల్లా బేస్బాల్ సంఘం అధ్యక్షులు చక్రం సంస్థల అధినేత ముల్లా షబ్బీర్ అహ్మద్, మాజీ జెడ్పిటిసి రామగుర్విరెడ్డి, పార్టి మండల ప్రధానకార్యదర్శి శేష రమేష్, ఒంటెద్దు రఘునాథ్డి, ఎంపీటిసిలు కె. లక్ష్మీరెడ్డి, బురా0దిన్ ఒలిషా గారి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# కుదిపేసిన వర్షాలు.. అస్థవ్యస్తంగా రహదారులు..





**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** గతనాలగైదు రోజులు నుంచి ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దకడబూరు మండలంలోని పలు రహదారులు అస్థవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా పెద్దకడుబూరుటు చిన్నకడబూరు.రంగాపురం. కప్పటి. ఆదోని. అలాగే. కంభళదిన్నే. జాలవాడీ. హెచ్. మురువణీ. కొత్త గొల్లల దొడ్డి టుఎమ్మిగనూరు. అదేవిధంగా కోస్గి క్రాస్ రోడ్డు నుంచి పీకల బెట్టా రోడ్డు అధ్వానంగా తయారైందని అయిన అధికారులు ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయాగ్రామాల ప్రజలు. వాహనా ఛోధకులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. అంతేకాకుండా పెద్దకడుబూరు బైచిగేరి క్రాస్ మద్యగల ఆర్. అండ్ బి రోడ్డు పై ఎక్కడ పడితే అక్కడ గుంతల్లో మోకాలి వరకు వర్షం నీరు నిల్వ ఉండటం వలన ం హదారి పై లారీలు. బస్సులు ట్రాక్టర్. ఆటోలు వంటి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని వాహన మిత్రులు వాపోతున్నారు. అంతే కాకుండా వర్షాలు వల్ల పలురోడ్లు చిత్తడి చిత్తడి గా మారడంతో ప్రజలు రోడ్లపై తిరగలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఎది ఏమైన ఆర్ అండ్ బి. శాఖాధికారులు స్పందించి ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చి రాకపోకల ను కొనసాగించె విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు గ్రామాలు ప్రజలు ఎంపి. మంత్రులు. ఎమ్మెల్యే. ఆర్ అండ్ బి. శాఖాధికారులను కోరారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మంత్రాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి గోవిందు, విఆర్ఏ నరసయ్యతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికెళ్ళి లబ్దిదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, రామచంద్రనగర్ కాలనీలో ఉన్న రేషన్ షాపు నెం.3కు 574, రేషన్ షాపు నెం.34కు 534 స్మార్ట్ రేషన్ కార్డులు రావడం జరిగిందన్నారు. అనంతరం సూగూరు గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు ఇబ్రాయిల్, నాగరాజు, రవికుమార్, ముకన్న, విఆర్ఏ అనిల్లు ఇంటింటికెళ్ళి లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు, టీడీపీ నాయకులు రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గుతలతో పేద,మధ్య తరగతి వారికి లబ్ధి



**గూడూరు మేజర్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీని తగ్గుదల చేయడం తో పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని టిడిపి మండల అధ్యక్షుడు సురేష్ పేర్కొన్నారు. కె.నాగలాపురంలో శనివారం సూపర్ జివస్టి-సూపర్ సేవింగ్స్ ప్రోగ్రామ్ ను ఆయన నిర్వహించారు. గ్రామంలోని వ్యాపార దుకాణాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పేద ,మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం. రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై, జివస్టి సున్నా లేదా ఐదు శాతం కిరాణా సామాగ్రి ద్వారా 13 శాతం వరకు పొదుపు అవుతుందన్నారు. కార్లు,ట్రాక్ట ర్లు, సైకిళ్లు,స్కూటర్లు, టెలివిజన్లు, ఏసీలు,వ్యవసాయ సామాగ్రి, ఇవే కా కుండా ప్రతి వస్తువుపై జీఎస్టీ రేటు భారీగా తగ్గించడం జరిగింద ఆయన తెలిపారు. నాగేష్, గిడ్డయ్య, ఎంపిటిసి మద్దిలేటి,శ్రీనివాసులు,రాముడు, నాగ సుంకన్న, తిప్ప న్న, ఈరన్న, వెంకటేష్,అల్లీపిరా,రామాంజనేయులు, యుగంధర్, పాల్గొన్నారు.

# పత్తి రైతులను ఆదుకోవాలి



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** అధిక వర్షాల వలన నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ డిమాండ్ చేశారు. పత్తికొండ మండలం పరిధిలోని చిన్నహూల్తి, జూటూరు గ్రామాల్లో పత్తి పంట పొలాలను రైతుసంఘం నాయకులు పరిశీలించారు. శనివారం వారు మాట్లాడుతూ, అధిక వర్షాల వలన పూర్తిస్థాయిలో పత్తిపంట రైతులు చాలా నష్టపోయారని, వర్షాలకు పత్తికాయలు కుళ్లిపోవడం వలన నాణ్యత లేని పత్తి రావడం, పత్తి పొలాలకు నీళ్లు జోములు వచ్చి పంటలకు ఎర్ర తెగుళ్లు రావడం జరిగిందన్నారు. మూడెకరాలు పత్తి పంటకు ఎకరాకు రూ. 70వేలు పెట్టుబడి పెడితే ఎకరాకు క్వింటాం పత్తి కూడ నాణ్యత గల దిగుబడి రావడం లేదని మొగ్గ దశలోనే పత్తి కాయలు రాలిపోవడం వలన పండిన పత్తిని ఆదోని తదితర మార్కెట్‌కు తీసుకెళ్తే మద్దతు ధర కూడ లభించడం లేదని రైతు ఎర్రిస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వర్షాల వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉధ్యమాలను ఉధృతం చేస్తానని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మండిగిరి గ్రామ అధ్యక్షులు రామాంజనేయులు, హోసూరు మధు, గోపాలు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మాళమల్లేశ్వరస్వామికి కంకణధారణ



**హెూళగుంద, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దేవంగట్టు మాళమల్లేశ్వర స్వామి వారికి శనివారం కంకణ ధారణ కార్యక్రమం వైభవంగా జరిగాయి.నెరణికి గ్రామం నుండి స్వామివారి విగ్రహం మూర్తులు పల్లకిని గ్రామానికి చెందిన గోరవయ్యలు దేవరగట్టు దేవాలయంకు మోసుకుని వెళ్లారు.దేవాలయంలో అర్చకులు స్వామివారి విగ్రహమూర్తులకు ప్రత్యేకంగా పూజలు చేశారు.గ్రామానికి చెందిన పురోహితులు దేవాలయంలో స్వామి వారికి నిశ్చితార్థం, కంకణధారణ కార్యక్రమం నిర్వహించారు.దింతో దేవరగట్టు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.వచ్చే నెల 2వ తేదిన విజయదశమి రోజున బన్నీ ఉత్సవం జరుగుతుంది.కంకణధారణ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.నెరణికి,నెరణికి తాండ,కోత్తపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



మాట్లాడుతున్న అనంత విద్యా సంస్థల అధినేత రామసుబ్బారెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** విద్యార్థులు క్రమశిక్షణతో అంకితభావంతో బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అనంత విద్యా సంస్థల అధినేత అనంతరామ సుబ్బారెడ్డి అన్నారు. శనివారం అనంత జూనియర్, మరియు డిగ్రీ కళాశాల లోవిద్యార్థులకు రిసర్ష్ ప్రెసర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో కృషి, క్రమశిక్షణ, లక్ష్య సాధన పై దృష్టి పెట్టాలని ఇటు తల్లిదండ్రులకు అటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కళాశాల చైర్ పర్సన్ అనంత విజయలక్ష్మి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులలో ప్రతిభను గుర్తించి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులతో చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గత సంవత్సరం ఇంటర్ కాలేజీ టాపర్లు డిగ్రీ కాలేజీ టాపర్లకు నిర్వహించిన ఆటలపోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అహెూబిలంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో నవ రాత్రి పూజలు జరుగుతున్నాయి. శనివారం దిగువ అహెూబిల క్షేత్రం లో ఆళ్లగడ్డమాజీ శాసనసభ్యులు గంగుల నాని అహెూబిలేసుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు

# ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీత

## – వైసీపీ మాజీ మండల కన్వీనర్‌కి ఆర్థిక సహాయం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎంపి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీత వేసిందని వైసీపీ మండల కన్వీనర్ కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేసిందని ఎంపి బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. శనివారం ఎంపి కార్యాలయంలో రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ, సహాయ నిధి పేదలకు వరం లాంటిదన్నారు. కేశవరెడ్డి ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అనంతరం వైద్య ఖర్చుల సహాయం ఎంపి నాగరాజును సంప్రదించి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా, రూ,3,09,470లు మంజూరు అయ్యాయి. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేందుకు సహాకారం అందించిన ఎంపికి లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందన్నారు.

# శ్రీ కాత్యాయని దుర్గాగా దర్శనమిచ్చిన కామేశ్వరి అమ్మవారు







**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో దసరా నవరాత్రుల సందర్భంగా 6వ రోజున శ్రీ కామేశ్వరి అమ్మవారు శ్రీ కాత్యా యని దుర్గాగా దర్శనమిచ్చింది. శనివారం ఉత్సవాలలో భాగంగా శ్రీ కామేశ్వరి సమేత మహానందీశ్వర స్వామివార్లకు విశేష ద్రవ్య అభిషేకార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారిని మహాలక్ష్మి దుర్గాగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రత్యేక యాగశాలలో నేటి ఉభయదాతలను కంకణ దారులను చేసి కలశ పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి, నవగ్రహ, రుద్ర చండీ హోమాలను నిర్వహించారు. సాయంకాలం అమ్మవారిని కాత్యాయని దుర్గాగా అలంకరించి అలంకార మండపంలో కొలువు తీర్చారు. వేదపండితులు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మలతో పాటు ప్రత్యేక వేదపండితుల వేదమంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవలను అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు వేలాదిగా పాల్గొని ఉత్సవాలను తిలకించారు. ఈ కార్యక్రమాలు ఈవో శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, నీలకంఠం, సుబ్బారెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.

**గజ వాహనంపై అమ్మవారి గ్రామోత్సవం:** మహానంది పుణ్య క్షేత్రంలో శ్రీ కామేశ్వరి అమ్మవారు గజ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో విహరించారు. శనివారం రాత్రి కాత్యాయని దుర్గా అమ్మవారిని గజ వాహనంపై కొలువు తీర్చి ప్రత్యేక అలంకారాలు చేశారు. అనంతరం నేటి ఉభయదాతలచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. అమ్మవారి ఉత్సవం ఆలయ మాడా వీధుల్లో భక్తుల ఓంకార నామ స్మరణలతో వైభవంగా జరిగింది.

# మహామంత్రాధి దేవతగా..అధిష్టానశక్తిగా శ్రీలలితా త్రిపురసుందరీదేవి



బైర్మల్ వీధిలో వెలసిన శ్రీజగన్మాత శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనం



శ్రీకాళికాంబ మాత శ్రీ బాలా త్రిపురసుందరీదేవిగా దర్శనం ఇచ్చిన దృశ్యం



మూలవిరాట్ శ్రీకాళికాంబ మాత కదరిఫలాలతో కాత్యాయనీదేవి రూపంలో



శ్రీబ్రహ్మనందీశ్వరస్వామి ఆలయంలో శ్రీ కామాక్షిదేవి, శ్రీ స్కందమాత అలంకరణలో అమ్మవార్లు



శ్రీఘణ నరసింహస్వామి ఆలయంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారు శ్రీలలితా త్రిపురసుందరీదేవిగా దర్శనం

## –శ్రీ వాసవీమాత అద్భుత దర్శనం
## – వైభవోపేతంగా ఆరో రోజు దేవీ శరన్నవరాత్రులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీచక్ర అధిష్టానశక్తిగా, పంచ దశాక్షరీ మహామంత్రాధి దేవతగా వేంచేసి తనను కొలిచే భక్తులను, ఉపాసకులను అనుగ్రహించే రూపంగా...శ్రీలక్ష్మీదేవి, శ్రీసరస్వతీదేవి ఇరువైపులా వింజామరలతో సేవిస్తూ ఉండగా చిరుమందహాసంతో వాత్సల్య రూపిణిగా చెరుకుగడలను చేతపట్టుకున్న దుర్గమ్మ ఆరోరోజు శనివారం శ్రీలలితా త్రిపురసందరీ దేవిగా భక్తులను అనుగ్రహించారు. నవరాత్రులో ఆరో రోజు తల్లి దుర్గమ్మ అవతారం శక్తి, సౌందర్యం, కరుణ, జ్ఞానం అనే నాలుగు శక్తుల సమన్వయం. త్రిపురసుందరీదేవి శ్రీ విద్యాఉపాసనలో అత్యంత గోప్యమైన అత్యంత గోప్యమైన రూపంగా భావిస్తారు.



నందమూరినగర్ కోదండ రామాలయంలో శ్రీలలితా త్రిపురదేవిగా దర్శనం



శ్రీ కనకదుర్గ మాతకు వడిబియ్యం పోస్తున్న మహిళలు



అద్భుత సౌందర్యంలో మూలవిరాట్ శ్రీవాసవీ మాత అలంకరణ దృశ్యం



శ్రీ వాసవీమాత శ్రీకృష్ణ పరమాత్మ అలంకరణలో దర్శనం ఇచ్చిన దృశ్యం



బాలాజీ మర్చంట్ కల్యాణ మండపంలో దుర్గమ్మ శ్రీ నారాయణి అలంకరణలో దర్శనం

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన బి.సి రాజారెడ్డి



బనగానపల్లెమేజర్,న్యూస్ః దుర్గామాత ఆశిస్సులు ప్రజల ందరిపై ఉండాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. దసరా శరన్నవరాత్రి సందర్భంగా బనగానపల్లె పట్టణంలోని కూరగాయల మార్కెట్ నందు ఎస్.కె.ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కూరగాయాల శేఖర్ ఆహ్వానం మేరకు బి.సి రాజారెడ్డి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హా జ ర య్యా ర ు. దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా కూరగాయల మార్కెట్ నందు దుర్గామాతను కొలువుంచి ఘనంగా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దుర్గామాత ఆశిస్సులతో బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు, రైతులు, వ్యాపారులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఆర్‌బ్రదర్స్ రవిచంద్ర, సత్య, ప్రసాద్, రాజు, గంగరాజు, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాత్యాయనీ..శుభప్రదాయినీ!






(మొదటిపేజి తరువాయి..)

కాళరాత్రి పూజ,అమ్మవారి ఆస్థాన సేవ,సుహాసిని పూజలు జరిగాయి. ఉత్సవాల్లో సందర్భంగా రోజువారి క్రతువుల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలతో పాటు కుమారి పూజలు కూడా శాస్త్రోక్తంగా నిర్వహించారు.వర్షం కారణంగా గ్రామోత్సవాన్ని రద్దు చేశారు.ఈ సందర్భంగా వివిధ కళారూపాల ప్రదర్శనలు భక్తులను అలరించాయి.వివిధ రకాల పూలతోపాటు విద్యుద్దీపాలతో ఉభయ దేవాలయాలు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఆదివారం కాలరాత్రి అలంకారంలో అమ్మవారిని అలంకరిస్తారు.సాయంత్రం స్వామి అమ్మవార్లకు గజవాహనసేవ నిర్వహిస్తారు.కాలరాత్రిగా దర్శనమిచ్చే అమ్మవారిని ఆరాధించడంతో గ్రహ బాధల నుంచి ఉపశమనం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**వైభవంగా పుష్పపల్లకి సేవ :** దసరా మహోత్సవాలలో భాగంగా రాత్రి శ్రీస్వామి,అమ్మవార్లకు పుష్ప పల్లకీ సేవను వైభవంగా జరిపించారు.ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు జరిపించారు.తదుపరి వివిధ పుష్పాలతో అలంకరించబడిన పుష్పపల్లకి మేళతాళాలతో శ్రీస్వామిఅమ్మవార్లను తొడ్కొని వచ్చి పుష్పపల్లకిలో ఊరేగింపు చేయడం జరుగుతుంది.కాగా ఈ విశేష సేవలో ఎర్రబంతి,పసుపు బంతి,తెల్లచేమంతి,పసుపు చేమంతి,కనకాంబరాలు,డచ్ రోస్, అశోక పత్రాల మాలమాల, కాగడాలు,గ్లాడియేలస్,అస్పెర్ గ్రాస్, జబ్రా,కార్నేషన్,ఆర్కిడ్స్, నందివర్ధనం,గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియోగించ డంజరిగింది.పురాణాలలో శ్రీశైల మల్లికార్జున స్వామివారు పుష్పప్రియుడని చెప్పబడింది.ఈ కారణంగానే ఆయా కైంకర్యాలన్నీ శ్రీ స్వామివారికి పరిపూర్ణంగా అర్పింపజేయాలనే భావనతో దసరా మహోత్సవాలలోనూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోనూ,సంక్రాంతి మహోత్సవాలలోనూ,ఈ పుష్పపల్లకి సేవ నిర్వహించడం జరుగుతోంది.

## కాత్యాయని అలంకారంలో దర్శనమిచ్చిన చౌడేశ్వరీ మాత



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నందవరంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారంనాడు అమ్మవారు కాత్యాయని అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంకాలం అమ్మవారికి ప్రాకార రథోత్సవం నిర్వహి ంచారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు హాజరై దర్శించుకొని వారి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈ.ఓ శ్రీనివాస రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డీలు అన్ని ఏర్పాట్లను చేశారు.

## శ్రీ వాసవీమాత అమ్మవారి తోట ఉత్సవం



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలో వెలిసిన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి శనివారంనాడు తోట ఉత్సవం (విహారయాత్ర)ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకరణలో కన్యకాపరమేశ్వరి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వెలసిన అమ్మవారు శనివారం శ్రీ రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శమిచ్చారు. ఆలయ పూజారులు అమ్మవారికి పసుపు, కుంకుమార్చన తదితర హోమ పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చిలమకరు రాజశేఖర్, ఉపాధ్యక్షులు గుంత రామలింగేశ్వరయ్య, కార్యదర్శి ఇటిక్యాల సత్యనారాయణ, కోశాధికారి ఇల్లూరి రంగనాయకులు, ఉప కార్యదర్శులు నిచ్చెనమెట్ల రవీంద్రుడుల ఆద్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రయాణాలు వర్సెస్ ప్రాణాలు



- ఆ ప్రయాణాలు గాలిలో దీపాలే......
- ఎన్ని అవగాహనలు కల్పించినా ప్రజలలో కానరాని మార్పు
- జరగరాని ప్రమాదాలు జరిగితే ప్రాణాలకు గ్యారంటీ లేదు....
- చర్యలు తీసుకోవడంలో పోలీసుల వైఫల్యం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** టాపుపై ప్రయాణాలు ప్రమాదకరం అంటూ బస్సులు, లారీలు, ఆటోలు ఇతర ప్రజారవాణా వాహనాలకు వెనుకభాగంలో పెద్దపెద్ద అక్షరాలతో వ్రాసినా టాప్‌పై ప్రయాణాలు ఆగడంలేదు. సుదూర ప్రాంతాలకు, మారుమూల గ్రామాలకు, వివిధ శుభకార్యాలకు ప్రజలు వాహనాల టాప్‌పై ప్రయాణం చేస్తూ చివరకు ఏదైనా ప్రమాదం చోటుచేసుకున్న సమయంలో ప్రాణాలను పన్నంగా పెట్టాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఇతరప్రాంతాలకు కూలి పనులకు, శుభకార్యాలకు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్ళాలన్నా ప్రజలు వినియోగించే ప్రజారవాణా వాహనాలలో జాగ్రత్తలు తీసుకోవడంలో పూర్తిగా నిర్లక్ష్ యం వహిస్తున్నారే చెప్పాలి. సంబందిత అధికారులు, ఇటు పోలీసు అధికారులు ప్రజలకు అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రజలలో మార్పుకానరాకపోవడం దారుణమనే చెప్పాలి. కర్నూలు జిల్లా, పత్తికొండ నియోజకవర్గంలోని వెల్దుర్తి మండల కేంద్రానికి నిత్యం 30 నుండి 50కు పైగా ప్రజా రవాణాకు సంబందించిన వాహనాలు రాకపోకలను సాగిస్తుంటాయి. అయితే మండల కేంద్రానికి చేరుకోవడానికి కొందరు ద్విచక్రవాహానాలు వినియోగిస్తే, మరికొందరు ఆటోలు, బొలేరోలలో ప్రయాణించాల్సి వస్తుంది. కాని ప్రయాణం సమయంలో వాహనాల టాప్‌లపై ప్రజలు ఎక్కిమరి ప్రయాణం చేయడాన్ని చూస్తూంటే వారి ప్రయాణా లు కాస్తా వారి ప్రాణాలకు ముప్పువాటిల్లే స్థితికి రావడం విచాకరమనే చెప్పాలి. టాప్‌పై ప్రయాణాలు వద్దు ప్రాణాలను కోల్పోవద్దు అంటూ సంబందిత అధికారులు నెత్తినోరు కొట్టుకొని మొత్తుకుంటున్నప్పటికీ ప్రజలలో ఏమాత్రం ప్రాణాలంటే విలువలేకుండా వారి ఇష్టానుసారంగా ప్రయాణాలు చేయడం దారుణమనే చెప్పాలి. ఇలాంటి ప్రమాదకరమైన ప్రయాణాలు చేస్తున్న ప్రజలకు మరింత అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన పోలీసులు మాత్రం వారు తీసుకునే చర్యలు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రజలు వారి ప్రాణాలను రోడ్డు పాలు చేసుకోవాల్సి వస్తుంది. అదేవిధంగా ప్రజా రవాణా చేసే వాహన డ్రైవర్లు సైతం వారి ధనార్జనే ముఖ్యమనే ఉద్దేశ్యంతో ప్రజలను వారి వాహనాలలో అధిక సంఖ్యలో ఎక్కించుకొని వాహనాలు నడుపుతున్నప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరమనే చెప్పాలి. ఇప్పటికైనా పోలీసులు, సంబందిత అధికారులు ప్రజలకు, వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించి, ప్రమాదాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కోరుకుందాం.

# నిండా మునిగిన పంటలు..

- పొంగి పొర్లిన వంకలు, వాగులు
- మాలపల్లి వంక రోడ్డుపై రాకపోకలు బంద్
- ఇబ్బందులకు గురైన ప్రజలు
- వర్షం దాటికి దెబ్బతిన్న పత్తిపంట



దెబ్బతిన్న పత్తి పంట

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలంలో శుక్రవారం నుంచి శనివారం వరకు ఏకధాటిగా భారీగా వర్షం కురవడంతో వంకలు, వాగులు పొంగి పొర్లాయి. మంత్రాలయం మండలంలో 99 మి.మీ., వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు. భారీగా కురిసిన వర్షాల వలన చేతి కొచ్చిన పంట పొలాలు కూడ దెబ్బతిన్నాయి. మాలపల్లి వంక పొంగి పొర్లి రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మాలపల్లి నుంచి ఎమ్మిగనూరు వెళ్లు వాహనాలు, రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అలాగే మండలంలో కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తిపంట కోతకు వచ్చింది. పత్తి వర్షానికి తడిసి ముద్దయింది. దీంతో రైతులకు తీవ్ర నష్టం కలిగిందన్నారు.

**దేవనకొండ మేజర్ న్యూస్ :** పంటలు ఉన్నా సరైన ధరలు లేక ఇప్పటికే అల్లాడుతున్న రైతులకు వరుణుడు మరో శాపంగా మారాడు.గత కొన్ని రోజులుగా అడపా దడపా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే పంటలు దెబ్బతిని తీవ్ర ఆవేధనకు గురైన సంగతి తెలిసిందే.ఇది చాలదు అన్నట్లుగా దేవనకొండ మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వరుణుడు భీభత్సంగా కురుస్తుండటంతో పలు వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి.గురువారం రాత్రి నుండి శనివారం ఉదయం వరకు దాదాపు 142.6 శాతం వర్షం నమోదు కావడం జరిగిందని ఎయస్ఒ తెలిపారు.
అధిక వర్షాల వలన అన్ని పంటలు నీట మునగడంతో రైతులు తీవ్రంగా కుమిలి పోతున్నారు.భారీ వర్షాలు నేపథ్యంలో మండల వ్యవసాయాధికారి ఉషారాణి పలు పంట పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యంగా ఉండాలని నివేధికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తానని సూచించారు.మండలంలో పలు వాగులు,వంకలు పొంగి పొర్లుతుండటంతో



పంటలను పరిశీలిస్తున్న ఎఒ ఉషారాణి

నీటి ఉధృతిని తిలకించేందుకు మండల ప్రజలు పరుగులు తీస్తున్నారు.గత కొన్నేళ్ళుగా ఇటువంటి వర్షాలు చూడలేద ంటున్నారు. అధిక వర్షాల వలన గద్దెరాళ్ల సమీపంలో బోరు బావి నుండి నీరు ఉబికి పైకి ప్రవహిస్తుందని రైతు నెట్టేకల్ తెలిపారు. వర్షాలతో పూర్తిగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీ చేసిన తహాశీల్దారు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్ద కడబూరు మండల కేంద్రంలో స్థాని క గ్రామ సచివాలయం నెంబర్ - 2 లోశనివారం రేషన్ కార్డు లబ్ధిదా రులకు మండల తహాశీల్దార్ గీత ప్రియదర్శిని. రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి నరవరమాకాంత రెడ్డి కలసి పంపిణీచేశారు. అలాగే బసలదొడ్డి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున అధ్వర్యంలో రేషన్ లబ్ధి దారు లకు క్యూఆర్ కొడ్ స్కాన్ సదుపాయంతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా తహాశీల్దార్ గీత ప్రియదర్శిని మాట్లాడుతూ సాంకేతిక సదుపాయాలు తో కూడిన ఈస్మార్ట్ రేషన్ కార్డులు లబ్దిదారులకు మరింత ఉప యోగకరంగా ఉంటాయని అమెచెప్పారు కార్యక్రమంలో ఎం. ఆర్ ఐ. జెర్మి యా. మల్లికార్జున. మీసేవా ఆంజనేయులు. గవిగట్టు హనుమంతు. విఆర్వోలు. సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన

### - నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



ఈవీఎం గోదాముల తనిఖీ అనంతరం సంతకం చేస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీ లలో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి శనివారం టెక్కె మార్కెట్ యార్డులోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాములను పర్యవేక్షించారు. ఈసందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. గోదాముల వద్ద వేసిన సీళ్ళను కలెక్టర్ సమక్షంలో పరిశీలించగా ఈవీఎంల భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో ఆమె పరిశీలించారు. పర్యవేక్షణ అనంతరం రిజిష్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్వో రామునాయక్, ఆర్డీవో విశ్వనాథ్, తహాశీల్దార్ సత్య శ్రీనివాసులు, ఎన్నికల డిటి మనోహర్, రాజకీయ పార్టీల తరపున కాంగ్రెస్ నుంచి సయ్యద్ రియాజ్, వైసీపీ నుంచి సాయిరాం రెడ్డి, టీడీపీ నుంచి శివరామిరెడ్డి, సిపిఎం నుంచి నరసింహులు, బీజేపీ నుంచి కశెట్టి చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

**అపార్ ఐడి ప్రక్రియను వేగవంతం చేయండి :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల అపార్ ఐడి ప్రక్రియను 15రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత విద్యాధికారులను ఆదేశించారు. శనివారం అపార్‌ఐడి ప్రగతిపై జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో భాగంగా విద్యార్థుల విద్యా పురోగతిని ట్రాక్ చేయడానికి అపార్ ఐడి కీలక సాధనమని, దీనివల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చన్నారు. 138 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న 16,102మంది విద్యార్థులలో 11,301మందికి అపార్‌ఐడి పూర్తయిందని ఇంకా 4,801మ ంది విద్యార్థుల ఐడిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పదవ తరగతి సర్టిఫికెట్‌లోని పేరు, డేట్ ఆఫ్ బర్త్ మరియు ఆధార్‌లోని పేరు, జన్మదినం, తల్లిదండ్రుల పేర్లు సమానంగా ఉంటేనే అపార్ ఐడి జనరేట్ అవుతుందన్నారు. ఇందుకోసం సమీప కేంద్రానికి వెళ్లి రూ.50లు రుసుం చెల్లించి అపార్ ఐడి జనరేట్ చేయించుకోవాలన్నారు. ఆధార్ అప్‌డేట్ గాని పిల్లలందరి చేత ప్రిన్సిపాళ్లు ఆధార్ జనరేట్ చేయించుకుని అపార్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఈసమీక్ష సమావేశంలో డీఈఓ జనార్ధన్‌రెడ్డి, శంకర్ నాయక్, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపారుతున్న వాగులు వంకలు

- పలు గ్రామాలకు రాకపోకలు అంతరాయం
- జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంతోపాటు మండలంలోని గ్రామాల్లో ఎడతెరపిలేని వర్షం కారణంగా వాగులు వంకలు ఉప్పొంగాయి. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విఆర్ఎస్పి వరద నీటితో నిండడంతో ఒక గేటు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో పట్టణ శివార్లలోని భవనాశి వాగు, లింగాపురం - శివపురం వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. అలాగే ఆత్మకూరు నుంచి దోర్నాలకు వెళ్లే రస్తాలో ఎస్ఎన్ తాండా వద్ద సిద్దాపురం చెరువు అలుగు ఉప్పొంగడంతో కెజి రోడ్డుపై ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది. దీంతో దోర్నాల, శ్రీశైలం, వి జయవాడ వైపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భవనాశి వాగు, శివపురం వాగుల వద్ద, ఆత్మకూరు నుంచి దోర్నాల వెల్లే అలుగు వద్ద పోలీసులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. భవనాశి వాగు వద్ద ప్రయాణికులు కురుస్తున్న వర్షాన్ని దృష్టిలోఉంచుకొని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ప్రయాణం ఉంటే వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు. అనవసరంగా వచ్చి రాకపోకలు జరగక ఇబ్బందులు పడవద్దని ప్రజలను పోలీసులు హెచ్చరిస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్ళిన ప్రయాణికులు రాకపోకలు నిలిచి పోవడంతో పట్టణంలోనే ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమై చెరువులను తలపిస్తుండడంతో జనజీవనం స్తంభించిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.



. కెజి రోడ్డుపై సిద్దాపురం చెరువు అలుగు ఉధృతంగా ప్రవహిస్తున్న దృశ్యం



# అధికారులు అప్రమత్తంగా ఉండాలి – సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్



అధికారులకు సూచనలు ఇస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వరుస వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా సంబంధిత విభాగాల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ ఆదేశించారు. శుక్రవా రం ఆదోని పట్టణంలోని ఎన్జీ కా లనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, , కునిమొహాల్లా, కౌడల్ పేట లోతట్టు ప్రాంతాలను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇరిగేషన్ మున్సిపల్ అధికారులతో టెలికాన్ఫరెన్స్‌తో మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు కట్టుదిట్టంగా చూసుకోవడమే కాకుండా అవసరమైన చోట్ల తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజలకు సమాచారం చేరేవిధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని, లోతట్టు ప్రాంతాలను, నదీతీర ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తంగా ఉండాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందస్తుగానే సిద్ధం చేసి, అవసరం వచ్చినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవిన్యూ ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖల అధికారుల సమన్వయం అత్యావసరమని, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. వాగులు, వంకలు పొంగిపొర్లే పరిస్థితుల్లో వాహన రాకపోకలు నిలిపేసి ప్రజలను సురక్షితమైన ప్రత్యామ్నాయ రహదారులకు మళ్లించాలని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం అయ్యేంతవరకు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# పత్తిపంటను కాపాడుకోండి

**– పొలంబాట పట్టిన ఏఓ**
**– పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి**

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో కురుస్తున్న అధిక వర్షాలకు పత్తిపంటను రైతులు కాపాడుకోవాలని వ్యవసాయ అధికారి వరప్రసాద్ అన్నారు. శనివారం కోసిగి, దుద్ది, కామన్‌దొడ్డి, తదితర గ్రామాలలో పంటలను పరిశీలించారు. ప్రత్తిపంటలో వర్షపునీరు నిల్వ ఉండడం వల్ల ఎదుగుదలకు కష్టమవుతుందన్నారు. మొదటగా కాల్వులద్వారా నీటిని బయటకు పంపించి వేర్ల దగ్గర నీళ్ళు నిల్వ ఉండకుండా చూడాలన్నారు.వర్షం ఆగిన తరువాత 10లీటర్ల నీటికి 250గ్రాముల యూరియా, 25గ్రాముల కాపర్‌ఆక్సీక్లోరైడ్ కలిపి ద్రావణాన్ని స్ప్రే నాజిల్‌తీసి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే వర్షం తగ్గిన మూడురోజుల తరువాత 40గ్రాముల పొటాషియం నైట్రేట్(13:0:45)నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వల్ల మొక్కపోషకాలు పీల్చుకోలేక ఆకులు ఎర్రబడుతున్నాయన్నారు. దీని నివారణకు 1లీటర్ నీటికి 10గ్రాముల యూరియా లేదా 10గ్రాముల 19:19:19 అనబడే నీటిలో కరిగే ఎరువులను 15రోజులకు ఒకసారి స్ప్రే చేసుకోవాలన్నారు. పూర్తిగా నీటిని బయటకు పంపిన తరువాత ఎకరాకు 18కిలోల యూరియా, 14కిలోల పొటాషియం వేసుకోవడం వల్ల పత్తిపంట దిగుబడి వస్తుందన్నారు. దీనితోపాటు అధిక వర్షాలకు కాయకుళ్ళు తెగుళ్ళు రావడం జరుగుతుందని దాని నివారణకు 10లీటర్ల నీటిలో 10మి.మి. ప్రోఫికొనజెల్ లేదా 4గ్రాముల కార్బోనిజియంను వర్షం ఆగిన తరువాత పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వ్యవసాయ అధికారి వరప్రసాద్ పొలంబాట పట్టి రైతులకు అవగాహన కల్పించడం వల్ల రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



పత్తిపంటను పరిశీలించిన అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

# కోట్ల విజయభాస్కర్ రెడ్డి వర్ధంతి



కోట్లకు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి 24వ వర్ధంతి వేడుకలు శనివారం కోడుమూరులో ఘనంగా నిర్వహించారు. పాతబస్టాండ్‌లో ఉన్న కోట్ల కాంస్య విగ్రహానికి కాంగ్రెస్, టిడిపి పార్టీలకు చెందిన నాయకులు పూలమాలతో ఘన నివాళులర్పించారు. టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ సిబి లత, కెఈ రాంబాబు, కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న, సీనియర్ టిడిపి నాయకులు కె హేమాద్రి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆంధ్రయ్యలు కోట్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి మచ్చలేని మహా నాయకుడు అని ఆయన పేద ప్రజలకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. కోట్ల అంటే కర్నూల్..కర్నూలు అంటే కోట్ల..అనేవిధంగా దేశంలో పేరుపొందారన్నారు. కర్నూలు జిల్లాకు కోట్ల పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వీరేష్ పాల్గొన్నారు.

కోట్ల కౌశిక్ రెడ్డి నివాళులు : పెద్దాయన, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా టిడిపి యువ నాయకులు కోట్ల కౌశిక్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తామంతా పెద్దాయన కోట్ల విజయభాస్కర్ రెడ్డి చూపిన అడుగుజాడల్లో నడుస్తామని పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కోశాధికారి లింగం లక్ష్మయ్య శెట్టి, మధు, వార్డుమెంబర్ షఫీ, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కుల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కండి – ఐద్వా

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**

మహిళల హక్కులకై, సమస్యల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవి అన్నారు. శనివారం స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఐద్వా పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై, చిన్నారులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో, దాడులు అరికట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. అధికారంలోకి రాక ముందుకు మహిళలకు అన్ని రంగాలలో సమ ప్రాధాన్యం కల్పిస్తామన్న మాట అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వాలు కేవలం మహిళలను ఓటు బ్యాంక్‌గా వినియోగిస్తున్నారని అన్నారు. మహిళలకు వచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. మహిళ కార్మికులను తొలగించే ప్రయత్నాలు నాయకులు చేస్తున్నారని, వాటిపైన ఐద్వా రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఏ సమస్య వచ్చినా ఐద్వా ముందుండి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ జిల్లా అధ్యక్షురాలు నిర్మల, సీఐటీయు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, మహామ్మద్ గౌస్, మహిళా సంఘం నాయకులు హైమావతి, లలితమ్మ, ప్రసన్న, నాగరాణి, 400 మంది పైగా మహిళలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

# వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ

**– కార్యకర్తలకు అండగా క్యూఆర్ కోడ్ వ్యవస్థ**



మాట్లాడుతున్న ఎస్‌వి మోహన్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** వైసిపి కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా పార్టీ రూపొందించిన డిజిటల్ బుక్‌ను శనివారం నగరంలోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కెఎంసి మేయర్ రామయ్య, డిప్యూటీ మేయర్ రేణుక, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఎస్‌వి విజయమనోహరిలు కలిసి ఈ డిజిటల్ బుక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలు ఎలాంటి ఆపదలో ఉన్నా వారి సమాచారం తక్షణమే నాయకత్వానికి చేరేలా క్యూఆర్ కోడ్ ఆధారిత డిజిటల్ బుక్‌ను రూపొందించామన్నారు. ప్రతి కార్యకర్తకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఇవ్వబడుతుందని ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. అధికార పార్టీ నుంచి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు ఇది సత్వర సాయం అందించే మధ్యమంగా నిలవనుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు అహ్మద్ అలీఖాన్, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# గిరి బలిజ నుంచి బలిజ పదాన్ని తొలగించాలి




తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 5 ద్వారా తెచ్చిన గిరిబలిజ పదం నుంచి బలిజ పదాన్ని తొలగించాలని కోరుతూ మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బలిజ సంఘం మండల అధ్యక్షుడు నడిపి వెంకటసుబ్బయ్య, తాలుకా సంఘం నాయకులు అర్జిగారి నరసింహులు, సాగునీటి సంఘం అధ్యక్షుడు చిన్నవెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన బలిజ సంఘం నాయకులు మొదట శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా తరలివెళ్ళి తహసీల్దార్ ప్రసాద్ బాబుకు వినతిపత్రం అందజేశారు. తమ కులంలో ఇతర ఏ కులాలను చేర్చుకోవడానికి తాము ఏలాంటి పరిస్థితుల్లో ఒప్పుకోమని అన్నారు. ప్రభుత్వం ఈ చర్యను వెంటనే ఉపసంహరించుకోకపోతే నిరసన కార్యక్రమాలను తీవ్ర తరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బలిజ సంఘం అధ్యక్షుడు జింకా శేషాద్రి, ఉపాధ్యక్షులు వీరన్న, మండల ఉపాధ్యక్షులు బళ్ళారి హుసేనయ్య, మండల గౌరవాధ్యక్షులు కమతం చిన్నరాముడు, అధిక సంఖ్యలో కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**– డెంగూ తో మృతి చెందిన బాలుడి కుటుంబసభ్యులతో మాట్లాడిన డీఎల్పీవో**



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత పంచాయతీ సిబ్బంది ఒక్కరిదే కాదు మన అందరిది బాధ్యతే అని ఆదోని డీఎల్పీవో తిమ్మక్క అన్నారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని పలు వీదులలో ఆమె పర్యటించారు. గోనెగండ్ల ఎస్సీ కాలనీ లో శుక్రవారం డెంగూ వ్యాధి సోకి నరహరి అనే రెండేళ్ల బాలుడు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న డీఎల్పీవో ఎస్సీ కాలనీలో సందర్శించారు. సమస్యలను గ్రామ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీస్ అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. డెంగూతో మృతి చెందిన నరహరి తల్లిదండ్రులు లక్ష్మి, చిన్న రంగన్నతో డీఎల్పీవో మాట్లాడారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతవరణం కారణంగా ఇండ్లలో ఎవ్వరికి జ్వరం వచ్చినా వెంటనే స్థానిక వైద్యులతో చికిత్స చేయించుకొని రక్త పరీక్ష చేయించుకోవాలని కోరారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. కావున బద్ధకంతో రోగంను ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం పీడీవో అనంతశయన, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఫయాజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల జయంత్ వెజ్ వరల్డ్‌లో శనివారం జరిగిన నిశ్చితార్థ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్ పాల్గొన్నారు. కాబోయే నూతన వధువరులైన హేమలత, చెన్నకేశవలను ఆయన ఆశీర్వదించారు.



నూతన వధువరులతో ఫయాజ్

